www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న
సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్: 9866338848

సంపుటి: 01 | సంచిక: 16 | హైదరాబాద్ | శనివారం | 05-04-2025 | పేజీలు: 04 | వెల 2/-



## మీ అయ్యలొచ్చినా

# ఆపలేరు

**శోభాయాత్ర నిర్వహించి తీరుతా**

బీజేపీలో చెమ్చాగాళ్లకు పదవులు

మేకప్ మ్యాన్ రాజ్యం నడుస్తుంది

ఆయన మనుషులకే టికెట్లు, పోస్టులు

మరోసారి రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు



02

## రాహుల్ ..

# జర దేఖో



**తెలంగాణలో ఏం జరుగుతుందో చూడండి**

రాజ్యాంగం నవ్వుల పాలు అవుతోంది

బుల్డోజర్ల పాలన సాగుతున్నది

మీరేమో మోడీని తిడతారు.. రేవంత్ పొగుడుతాడు

మీ నీతిసూత్రాలు, సిద్ధాంతం తెలంగాణలో అమలవుతోందా?

పార్టీ ఫిరాయింపులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు?

రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ

02



## సీతమ్మకు బంగారు చీర

- భద్రాద్రికి పంపనున్న నేతన్న హరిప్రసాద్
- చేనేత మగ్గంపై నేసిన బంగారు పట్టుచీర
- పదిరోజుల పాటు శ్రమించి తయారీ
- మూడేండ్లుగా చీరను తయారుచేస్తున్న హరిప్రసాద్

02



02

## చైనా రివెంజ్

- అమెరికా దిగుమతులపై 34 శాతం టారిఫ్
- ఏప్రిల్ 10 నుంచి అమలు
- గోల్డ్‌కార్డ్ ఫస్ట్ లుక్ విడుదల చేసిన ట్రంప్
- ప్రపంచవ్యాప్తంగా తీవ్రమవుతున్న పన్నుల లొల్లి

## హెచ్‌సీయూ భూములపై

# కమిటీ

**రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం**

ఇప్పటికే సర్కారుకు సుప్రీం చురకలు

రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రస్థాయిలో ఉద్యమం

ఈ భూములపై మంత్రులతో ప్రత్యేక కమిటీ




02



## దుమ్మురేపిన

# లక్నో

- ఉత్కంఠ పోరులో 12 పరుగుల తేడాతో విజయం
- 20 ఓవర్లలో 204 పరుగులు చేసిన లక్నో
- 191 పరుగులకే ముంబై ఆల్ అవుట్
- ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా దిగ్వేశ్



02

## చదువులో మనం టాప్ ఉండాలె

- విద్యావ్యవస్థను ప్రక్షాళన చేయండి
- వర్సిటీల్లో అక్కర్లేని కోర్సులు తీసేయండి
- విద్యావ్యవస్థలో ప్రక్షాళన అవసరం
- విద్యాశాఖపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

02



## రాష్ట్ర ప్రజలకు

# శ్రీరామనవమి కానుక

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు

లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం ప్రారంభం

పేదలకు నిజమైన బహుమతి అందజేస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



02

# చైనా రివెంజ్

- అమెరికా దిగుమతులపై 34 శాతం టారిఫ్
- ఏప్రిల్ 10 నుంచి అమలు
- గోల్డ్‌కార్డ్ ఫస్ట్ లుక్ విడుదల చేసిన ట్రంప్
- ప్రపంచవ్యాప్తంగా తీవ్రమవుతున్న పన్నుల లొల్లి

**నేషనల్ బ్యూరో ఏప్రిల్ 04(సిద్దిపేట పవర్ ):** అమెరికా మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధంలో తాము ఏమాత్రం తగ్గేదే లేదని చైనా బలమైన సంకేతాలు పంపింది. తాజాగా వాషింగ్టన్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34శాతం టారిఫ్‌లను విధిస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే అన్ని రకాల వస్తువులపై ఇది వర్తిస్తుందని ది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది. ఏప్రిల్ 10వ తేదీ ఇది అమల్లోకి రానున్నట్లు చెప్పింది. వాషింగ్టన్ చర్యలు అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు విరుద్ధమని ఆరోపించింది. ఏకపక్షంగా ఆర్థిక బెదిరింపులకు పాల్పడుతోందని వెల్లడించింది. "చైనాలోని టారిఫ్ చట్టం, కస్టమ్స్ చట్టం, విదేశీ వ్యాపార చట్టం, అంతర్జాతీయ వాణిజ్య నిబంధనల ప్రకారం స్టేట్ కౌన్సిల్ ఆమోదంతో అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై ఏప్రిల్ 10 మొదలు అదనపు సుంకాలు విధిస్తున్నాం" అని ది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది. గోల్డ్‌కార్డ్ ఫస్ట్‌లుక్ విడుదల చేసిన ట్రంప్ ఈ కొత్త నిర్ణయంతో ప్రస్తుతం అమెరికా నుంచి దిగుమతులపై ఉన్న పన్నులకు అదనంగా ఈ టారిఫ్‌లు కూడా విధించనున్నారు. కానీ, ఇప్పటికే అమల్లో ఉన్న పన్ను, ఇతర మినహాయింపు పాలసీలు కూడా కొనసాగనున్నాయి. మార్చి మధ్యలో ఉన్నసరకులు మే 13లోపు చేరుకుంటే.. వాటికి మాత్రం మినహాయింపు లభించనుంది. నిన్నట్రంప్ 34శాతం అదనపు సుంకాలు విధించడంపై బీజింగ్ తీవ్రంగా స్పందించింది. తాము తగిన విధంగా ప్రతిస్పందిస్తామని పేర్కొంది. చైనా నుంచి అమెరికాకు ఏటా సుమారు 438 బిలియన్ డాలర్ల వస్తువులు ఎగుమతి అవుతుంటాయి. ఇక అమెరికాతో వాణిజ్య చర్చలపై చైనా స్పందించింది.. తాము వాణిజ్య ఆందోళనలపై వాషింగ్టన్‌తో టచ్‌లో ఉన్నామని చెప్పారు. సమ హోదాలో చర్చల ద్వారా సమస్యల పరిష్కరించుకొంటామని బీజింగ్ వెల్లడించింది. "చైనా సహా పలు దేశాలపై అమెరికా పరస్పర సుంకాలను విధించింది. ఇది ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. అంతేకాదు..నిబంధనల ఆధారంగా పనిచేసే బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను పట్టించుకోలేదు. మా ప్రయోజనాలను రక్షించుకొనేందుకు స్పందించే హక్కు మాకుంది" అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు. ఆసియాన్, ఐరోపా సమాఖ్య తర్వాత అత్యధికంగా చైనా వస్తువులు అమెరికాకే ఎగుమతి అవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 2024లో అమెరికా-చైనా మొత్తం వాణిజ్యం విలువ 582.4 బిలియన్ డాలర్లు. అమెరికా నుంచి చైనా దిగుమతి చేసుకొనే వస్తువుల విలువ 143.5 బిలియన్ డాలర్లుగా ఉంది.

# దుమ్మురేపిన లక్నో

- ఉత్కంఠ పోరులో 12 పరుగుల తేడాతో విజయం
- 20 ఓవర్లలో 204 పరుగులు చేసిన లక్నో
- 191 పరుగులకే ముంబై ఆల్ అవుట్
- ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా దిగ్వేశ్

**నేషనల్ బ్యూరో ఏప్రిల్ 04(సిద్దిపేట పవర్ ):** ఐపీఎల్ 18 లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ రెండో విజయం సాధించింది. ముంబయి ఇండియన్స్ తో జరిగిన ఉత్కంఠ పోరులో ఆ జట్టు 12 పరుగుల తేడాతో గెలుపొందింది. 204 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన హార్దిక్ సేన 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (67: 43 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్), నమన్ ధీర్ (46: 24 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) చెలరేగారు. ముంబయి విజయానికి చివరి ఓవర్లో 22 పరుగులు అవసరం కాగా 9 పరుగులే వచ్చాయి. లఖ్‌నవూ బౌలర్లలో శార్దూల్ ఠాకూర్, ఆకాశ్ దీప్, దిగ్వేశ్, అవేశ్ ఖాన్ ఒక్కో వికెట్ తీశారు. నాలుగు ఓవర్లువేసి కేవలం 21 పరుగులు ఇచ్చిన దిగ్వేశ్‌కు ప్లేయర్ ఆఫ్ ది అవార్డు వచ్చింది.

**చెలరేగిన నమన్, సూర్య..**

204 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబయికి రెండో ఓవర్లోనే షాక్ తగిలింది. ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో ఓపెనర్ విల్ జాక్స్ (5) రవిబిష్ణోయ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఆ తర్వాతి ఓవర్లో శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో రికెల్టన్ ఔటయ్యాడు. అయితే వన్‌డౌన్‌లో వచ్చిన నమన్‌ధీర్ లఖ్‌నవూ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఆకాశ్‌దీప్ వేసిన నాలుగో ఓవర్లో వరుసగా రెండు సిక్స్‌లు, రెండు ఫోర్లు కొట్టాడు. అవేశ్ ఖాన్ వేసిన ఐదో ఓవర్లో సూర్య సిక్స్ కొట్టాడు. అనంతరం ఇద్దరు బ్యాటర్లు ఫోర్లతో స్కోర్ బోర్డును ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో దిగ్వేశ్ వేసిన తొమ్మిదో ఓవర్ తొలిబంతికి నమన్ బౌల్డ్ అయ్యాడు. వికెట్ పడ్డప్పటికీ మరో ఎండ్‌లో ఉన్న సూర్యకుమార్ మరింత దూకుడుగా ఆడాడు. అవేశ్ ఖాన్ వేసిన 11 ఓవర్లలో వరుసగా రెండు ఫోర్లు కొట్టాడు. బిష్ణోయ్ బౌలింగ్‌లో ఫోర్ కొట్టిన సూర్య అర్ధశతకం (31 బంతుల్లో) చేశాడు. దీంతో 15 ఓవర్లు ముగిసే సరికి ముంబయి 143/3 పరుగులతో నిలిచింది. అవేశ్‌ఖాన్ బౌలింగ్‌లో 17వ ఓవర్ తొలి బంతికి సూర్య భారీ షాట్ కొట్టబోయి.. అబ్దుల్ సమద్‌కు చిక్కాడు. దీంతో క్రీజులోకి వచ్చిన హార్దిక్ పాండ్య (28*: 16 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్స్) ఇన్నింగ్స్‌ను మందుకు నడిపించాడు. చివరి రెండు ఓవర్లలో ముంబయి విజయానికి 29 పరుగులు అవసరం కాగా.. ఆ జట్టు విజయం సాధిస్తుందని అంతా అనుకున్నారు. 19వ ఓవర్లో తొలి ఐదు బంతులకు కేవలం ఐదు సింగిల్సే వచ్చాయి. దీంతో ఇరుజట్లలోనే ఉత్కంఠ పెరిగింది. మరో బ్యాటర్ తిలక్ వర్మ (25: 23 బంతుల్లో 2 ఫోర్లు) పరుగులు తీయడానికి ఇబ్బంది పడ్డాడు. ఈక్రమంలో అదే ఓవర్‌లో రిటైర్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. దీంతో క్రీజులోకి శాంట్నర్ వచ్చాడు. ఇక చివరి ఓవర్లో 22 పరుగులు అవసరం అయ్యాయి. తొలి బంతికి హార్దిక్ సిక్స్ కొట్టాడు. రెండో బంతికి 2 పరుగులు తీశారు. తర్వాతి నాలుగు బంతుల్లో కేవలం ఒక సింగిలే తీశారు. దీంతో ముంబయి విజయం ముంగిట బోల్తాపడింది.

# మీ అయ్యాలొచ్చినా ఆపలేరు

- శోభాయాత్ర నిర్వహించి తీరుతా
- బీజేపీలో చెమ్చాగాళ్లకు పదవులు
- మేకప్ మ్యాన్ రాజ్యం నడుస్తుంది
- ఆయన మనుషులకే టికెట్లు, పోస్టులు
- మరోసారి రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ ఏప్రిల్ 04(సిద్దిపేట పవర్):**

తెలంగాణ బీజేపీలో మరోసారి అసంతృప్తి సెగలు రాజుకుంటున్నాయి. హైదరాబాద్‌లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతమ్‌రావును పార్టీ అధిష్ఠానం ప్రకటించిన నేపథ్యంలో గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీలో పాత సామాను ఎక్కువైపోయిందని.. వాళ్లను పంపించేయాలంటూ ఇటీవలే సంచలన వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్.. మరోసారి బహిరంగంగానే కీలక ఆరోపణలు గుప్పించారు. పార్టీలోని నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందంటూ సొంత పార్టీపైనే సంచలన ఆరోపణలు చేశారు. పార్టీలో మేకప్ మేన్, ఆఫీస్ టేబుల్ క్లీనింగ్ చేసే వాళ్లకే అవకాశాలు ఇస్తున్నారంటూ తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై పరోక్షంగా సంచలన ఆరోపణలు చేశారు రాజాసింగ్. బీజేపీలో నిజమైన కార్యకర్తలకు, సీనియర్ నేతలకు అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని కీలక పోస్టులన్ని ఒక్క పార్లమెంట్ పరిధిలోని నాయకులకే వస్తున్నాయని అక్కస్సు వెళ్లగక్కారు. మిగతా పార్లమెంట్లలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు లేరా? అంటూ నిలదీశారు. సీనియర్ నేతలను పక్కకు నెట్టేస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన రాజాసింగ్.. తమను గులాంగిరిలా చూడొద్దని హెచ్చరించారు. మరోవైపు.. తనను అడ్డుకోవడానికే గౌతమ్ రావుకు ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చారని రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజాసింగ్ మాట్లాడుతూ.. "హిందువులంతా ఒక్కటిగా రామరాజ్యం రావాలనే లక్ష్యంతో నేను శ్రీరామనవమి శోభాయాత్ర తీయబోతున్నాను. కానీ, నాపై ఎన్నో కేసులు పెట్టారు. అయినా, నేను భయపడేది లేదు. నా శోభాయాత్రను బలహీనపరిచేందుకు గౌతమ్ రావు మరో యాత్ర చేస్తున్నారు. అందుకే ఆయనకు టికెట్ ఇచ్చారు. మీరు కాదు, మీ అయ్యలు కూడా వచ్చినా నా రామభక్తుల్ని ఆపలేరు." అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ బీజేపీలో పెరుగుతున్న అసంతృప్తికి అద్దం పడుతోంది. గత కొంత కాలంగా రాజాసింగ్ సొంత పార్టీ నాయకత్వంపై బహిరంగంగానే తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే.. పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేయటం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. పార్టీలో తనపై వేధింపులు ఎక్కువవుతున్నాయని.. తట్టుకోలేకపోతున్నాని.. పొమ్మంటే పార్టీని వదిలేయటానికి తాను సిద్ధమంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు.. పార్టీలో అవుట్ డేటెడ్ నాయకులు చాలా మంది ఉన్నారని వారికి రిటైర్మెంట్ ఇచ్చేయాలంటూ సంచలన లేఖ రాశారు. అయితే అప్పటి నుంచి రాజాసింగ్ మీద బీజేపీ నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరి.. ఇప్పుడు కూడా బహిరంగంగానే సంచలన ఆరోపణలు చేయటంతో..బీజేపీ నాయకత్వం ఎలా స్పందిస్తుందన్నది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# రాహుల్ .. జర దేఖో

- తెలంగాణలో ఏం జరుగుతుందో చూడండి
- రాజ్యాంగం నవ్వుల పాలు అవుతోంది
- బుల్డోజర్ల పాలన సాగుతున్నది
- మీరేమో మోడీని తిడతారు.. రేవంత్ పొగుడుతాడు
- మీ నీతిసూత్రాలు, సిద్ధాంతం తెలంగాణలో అమలవుతోందా?
- పార్టీ ఫిరాయింపులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు?
- రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ



**హైదరాబాద్ ఏప్రిల్ 04(సిద్దిపేట పవర్):** తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాపాలన పేరుతో నియంత పాలన చేస్తున్నారని విమర్శించారు. ఒకవైపు రాహుల్ గాంధీ 'ప్రేమ్ కి దుఖాన్' అంటుంటే రేవంత్ మాత్రం.. తనదే అంతా అన్నట్లు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు రేవంత్ పాలన, ప్రవర్తనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. అందులో రేవంత్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న వికృత పాలనపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మీరు బోధిస్తున్న నీతి సూత్రాలు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను రేవంత్ తుంగలో తొక్కుతున్నాడని, ఒక నియంతలా పాలన సాగిస్తున్నాడంటూ వివరించారు హరీష్‌రావు.

"మీరు రాజ్యాంగ విలువల గురించి దేశం మొత్తం తిరిగి మాట్లాడుతుంటే, రేవంత్ తన అనాలోచిత, అవగాహనరాహిత్యం వల్ల నిత్యం రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయిస్తే ఆటోమేటిక్‌గా డిస్ క్వాలిఫై అయ్యేలా చట్టం చేస్తామని మీరు ఎన్నికల సమయంలో చెప్పిన మాటలకు విరుద్ధంగా కాంగ్రెస్ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారు. ఇదే విషయంపై సుప్రీం కోర్టును సైతం అవమానపరిచే విధంగా అసెంబ్లీ లోపల, వెలుపల చేసిన రేవంత్ వ్యాఖ్యల పట్ల సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. దేశవ్యాప్తంగా బుల్డోజర్ రాజ్ ను వ్యతిరేకిస్తున్న మీరు తెలంగాణలో రేవంత్ రెడ్డి చేస్తున్న బుల్డోజర్ రాజ్ పాలనపై ఎందుకు మౌనంగా ఉంటున్నారు. ఇక్కడ హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరిట బుల్‌డోజర్లు పంపి పేద, మధ్య తరగతి ఇండ్లు కూలగొడుతున్నాడు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

"ఈ విధ్వంస పూరిత వైఖరి హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చేరి వందల ఎకరాల్లో విధ్వంసానికి తెరతీసింది. జాతీయపక్షి నెమలి సహా ఇతర పక్షులు, జంతువులు తమ ఆవాసాలు కోల్పోయాయి. మరోవైపు ఈ దుర్మార్గాన్ని వ్యతిరేకిస్తూ నినదిస్తున్న హెచ్ సీ యూ విద్యార్థులు, ప్రొఫెసర్లపై పోలీసుల దాష్టీకం అందరిని తీవ్రంగా కలిచి వేసింది. ఒక్క మీ కాంగ్రెస్ పార్టీ మినహా హెచ్ సీ యూ విషయంపై ఎన్ ఎస్ యూ ఐ సహా అన్ని పార్టీలు, వర్గాలు తీవ్రంగా ఖండించాయి. వ్యతిరేకించాయి. రోహిత్ వేముల ఆత్మహత్య సమయంలో హెచ్ సీ యూ సందర్శించిన మీకు అప్పటి మా ప్రభుత్వం ఎస్కార్ట్ ఇచ్చి, పోలీసు బందోబస్తు ఇచ్చి నిరసన తెలిపేందుకు అవకాశం కల్పించిందన్న విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను" అని తెలిపారు.

"ఆ సమయంలో ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని హెచ్ సీ యూ విద్యార్థులకు మీరు హామీ ఇచ్చిన విషయం గుర్తుందా? నేడు అదే యూనివర్సిటీలో మీ సీఎం రేవంత్ రెడ్డి ఇంత దుర్మార్గం చేస్తుంటే మీరు మౌనంగా ఉండటం సెంట్రల్ యూనివర్సిటీతో సహా యావత్ తెలంగాణను ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చేదాక కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ సీ యూలో విధ్వంస కాండను ఆపలేదు. హెచ్ సీ యూ విషయంలో మీరు, మీ పార్టీ మౌనంగా ఉండడానికి కారణం తెలపాలని హెచ్ సీ యూ విద్యార్థులు, యావత్ తెలంగాణ ప్రజల తరుపున మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నాం. మీరు క్రోనీ కాపిటలిజంకు వ్యతిరేకంగా మరియు అదానీ వ్యాపార విస్తరణపై దేశవ్యాప్తంగా గట్టిగా పోరాటం చేస్తుంటే, ఇక్కడ మీ ముఖ్యమంత్రి ఆదానీకి రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానించారు" అని అన్నారు.

"ఆదానీ సిమెంట్ ఫ్యాక్టరీ భూసేకరణ కోసం నల్గొండ జిల్లాలో రైతులపై పోలీసులు దాడి చేస్తే, మీరు మౌనంగా ఉండి పోయారు. ఫార్మా విలేజ్ పేరుతో పచ్చని పొలాల్లో చిచ్చు రేపి, ఆదివాసీ రైతులను చితగ్గొట్టి, బేడీలు వేస్తే మౌన మునిగా మిగిలిపోయారు. ఒకవైపు మీరు మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తుంటే, మరోవైపు మీ ముఖ్యమంత్రి ఆయనను "బడే భాయ్" అని సంబోధిస్తున్నారు. ఇవన్నీ మీ అంగీకారంతో జరుగుతున్నాయా, లేక మీకు తెలిసి కూడా మౌనం వహిస్తున్నారా? అనే దానిపై తెలంగాణ సమాజం మీ నుండి స్పష్టమైన వివరణ ఆశిస్తున్నది. మీరు ప్రవచిస్తున్న నీతి సూక్తులను మీ ముఖ్యమంత్రి మరియు మీ కాంగ్రెస్ ప్రభుత్వం పాటించే విధంగా తగు సూచనలు ఇస్తారని ఆశిస్తున్నాను" అని రాసుకొచ్చారు.

# సీతమ్మకు బంగారు చీర

- భద్రాద్రికి పంపనున్న నేతన్న హరిప్రసాద్
- చేనేత మగ్గంపై నేసిన బంగారు పట్టుచీర
- పదిరోజుల పాటు శ్రమించి తయారీ
- మూడేండ్లుగా చీరను తయారుచేస్తున్న హరిప్రసాద్



**హైదరాబాద్ ఏప్రిల్ 04(సిద్దిపేట పవర్):**

చేనేతకు కేంద్రంగా మారిన సిరిసిల్లకు చెందిన నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ మరో సారి వార్తల్లోకి ఎక్కారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా భద్రాచలంలోని రామాలయం సన్నిధిలో జరగనున్న సీతారాముల కల్యాణానికి హరిప్రసాద్ సీతమ్మ వారికి బంగారు చీరను అందించనున్నారు. వైవిధ్యమున్న బంగారు, వెండి చీరలు నేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎన్నెన్నో అవార్డులు పొందిన సిరిసిల్ల కార్మికుడు హరిప్రసాద్ ప్రత్యేకంగా డిజైన్ చేసి చేనేత మగ్గం పై నేసిన బంగారు పట్టుచీరను అందించనున్నారు. కల్యాణం సందర్భంగా రాముల వారికి కూడా పంచెను తన చేత్తో నేసి బహుమతిగా అందిస్తున్నానని హరిప్రసాద్ 'ఫెడరల్ తెలంగాణ'కు చెప్పారు.

**పది రోజులు శ్రమించి...**

సిరిసిల్ల నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ పదిరోజుల శ్రమించి సీతమ్మ వారికి ప్రత్యేక బంగారు పట్టు చీరను నేశారు. చీర వేయడానికి 10 రోజుల పాటు శ్రమించానని హరిప్రసాద్ చెప్పారు. చీర కొంగులో భద్రాద్రి ఆలయ మూలవిరాట్ దేవతామూర్తులను వచ్చే విధంగా నేశారు. చీర కింది బార్డర్లో శంకు చక్ర నామాలు హనుమంతుడు గరుత్మంతుడు వచ్చే విధంగా పొందుపరిచి నేశారు. అంతేకాకుండా చీర మొత్తం కూడా శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే అనే శ్లోకం 51 సార్లు వచ్చే విధంగా నేయడం విశేషం.సీతమ్మ వారికి సిరిసిల్ల నేత కార్మికుడు బంగారు పట్టుచీరను బహుమతిగా ఇవ్వడం గొప్ప విశేషమని కోరుట్లకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ గోనే రాజేంద్రప్రసాద్ ప్రశంసించారు.

**వన్ గ్రామ్ గోల్డ్ జరి పట్టు దారంతో...**

చీరలో వన్‌గ్రామ్ గోల్డ్ జరీ పట్టు దారాన్ని ఉపయోగించి ఏడు గజాల చీరను ఎనిమిది వందల గ్రాములు ఉండేవిధంగా నేశారు. ఇలా దేవతామూర్తులకు అరుదైన చీరలు నేస్తూ హరిప్రసాద్ పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఈ అరుదైన చీరలను ప్రభుత్వం కొనుగోలు చేసి దేవాదాయ శాఖకు అందించాలని మా చేనేత కళను ప్రోత్సహించాలని హరిప్రసాద్ కోరారు. ప్రతి సంవత్సరం సీతారాముల కల్యాణానికి మా సిరిసిల్ల నేతన్నకు పట్టు వస్త్రాలు నేసే అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హరిప్రసాద్ ప్రత్యేకంగా కోరుకున్నారు.గత మూడు సంవత్సరాలుగా సీతారాముల కల్యాణానికి ప్రత్యేకమైన చీరలు నేస్తున్న హరి ప్రసాద్ ను పలువురు అభినందించారు.

# రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి కానుక

- ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు
- లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం ప్రారంభం
- పేదలకు నిజమైన బహుమతి అందజేస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 04(సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రానున్న శ్రీరామ నవమి తరువాత రాష్ట్ర ప్రజలకు మరో శుభవార్త ఉంటుందని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలోని ముఖ్యమైన "ఇందిరమ్మ ఇళ్ల" పథకం అమలుపై స్పష్టత ఇచ్చారు. శ్రీరామనవమి తరువాత లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం ప్రారంభమవుతుందని తెలియజేశారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం**

తెలంగాణలోని నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ పథకాన్ని ప్రభుత్వం లాంచనంగా ప్రారంభించింది. లబ్ధిదారులకు సంబంధించి జాబితాలు కూడా ప్రకటించింది. ఈ మేరకు.. ఫిబ్రవరి 21, 2025న నారాయణపేట జిల్లా అప్పక్కపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం తొలి విడత కింద 72,045 గృహాల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక అప్డేట్ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు శ్రీరామనవమి కానుక అందజేయనున్నట్టు తెలిపారు. శ్రీరామనవమి తరువాత నుంచి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు మంత్రి ప్రకటించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదలకు నిజమైన బహుమతి అని చెప్పారు. గత పాలకులు పేదల కోసం ఎటువంటి గృహ నిర్మాణం చేయలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని అమలు చేస్తోందని చెప్పుకొచ్చారు. దిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు సొంత గృహాలు అందించబోతున్నట్లు మంత్రి ప్రకటించారు.

లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పారదర్శకత కోసం ఆధునిక టెక్నాలజీని వినియోగించి, నిజమైన పేదలకు గృహ సౌకర్యం అందించనున్నట్లు చెప్పారు. ప్రస్తుతానికి రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల గృహాల నిర్మాణానికి అనుమతులు మంజూరైనట్లు వెల్లడించారు. మొత్తం 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.

# హెచ్‌సీయూ భూములపై కమిటీ

- రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం
- ఇప్పటికే సర్కారుకు సుప్రీం చురకలు
- రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రస్థాయిలో ఉద్యమం
- ఈ భూములపై మంత్రులతో ప్రత్యేక కమిటీ

**హైదరాబాద్ ఏప్రిల్ 04(సిద్దిపేట పవర్):**

తెలంగాణలో సంచలనంగా మారిన రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి వ్యవహారంపై రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఈ భూములపై తీవ్ర స్థాయిలో వివాదం నడుస్తుండగా.. ఇప్పటికే సుప్రీంకోర్టు స్టే విధిస్తూ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూమి అంశంపై స్పష్టత తీసుకురావటానికి.. ప్రభుత్వం మంత్రులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా ఉంటారు. ఈ త్రిసభ్య కమిటీ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధికారులు, విద్యార్థులు, ప్రజా సంఘాలతో సంప్రదింపులు జరుపనుంది. ఈ సంప్రదింపుల ద్వారా.. విద్యార్థులు, ప్రజాసంఘాలు, ప్రజలకు ప్రభుత్వం లక్ష్యాలు, విధానాలు తెలియజేయటమే కాకుండా.. వాటిపై వచ్చే అభిప్రాయాలు తీసుకుని ఎవరికీ ఎలాంటి అభ్యంతరాలు లేకుండా వివాదాన్ని ఫుల్ స్టాప్ పెట్టాలని సర్కార్ యోచిస్తోంది. అయితే.. ఈ 400 ఎకరాల భూమిని గతంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించారని విద్యార్థులు, పర్యావరణవేత్తలు ఆరోపిస్తున్నారు. కానీ.. ఆ భూములు ప్రభుత్వ స్థలాలుగా చెప్పుతూ.. వాటిని ప్రైవేట్ సంస్థలకు కేటాయించాలని చూస్తోందని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. విద్యార్థులు, పర్యావరణవేత్తలు, ప్రజా సంఘాలు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టాయి. మరోవైపు.. రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం.. ఆ 400 ఎకరాలు ప్రభుత్వానివేనని, యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదని చెప్తోంది. అక్కడ అడవి కూడా లేదంటూ చెప్తోంది. ఈ స్థలాల్లో అభివృద్ధి పనుల ద్వారా రూ. 50,000 కోట్ల పెట్టుబడులు, 5 లక్షల ఉద్యోగాలు సృష్టించవచ్చని ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. ఈ ప్రదేశాన్ని టెక్ సిటీగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు మంత్రులు ఇటీవల మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. అభివృద్ధికి వ్యతిరేకంగా కొందరు కుట్రలు చేస్తున్నారని, టెక్ సిటీ ప్రాజెక్ట్‌ను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అయితే.. ఈ భూమి వివాదంపై హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. కాగా.. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. వందల ఎకరాల్లో ఉన్న చెట్లు నరికి వేయడం చిన్న విషయం కాదని, ఇది తీవ్రమైన అంశమని పేర్కొంది. ప్రభుత్వం చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటుందని ప్రశ్నించింది. తక్షణమే చెట్ల నరికివేతను నిలిపివేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 16కు వాయిదా వేసింది. అదనంగా, తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను భూమి పరిశీలన చేయించి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఈ భూమి వివాదం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం అభివృద్ధిని కోరుకుంటోందా? లేక ఈ భూమిపై ఉన్న ఇతర హక్కులను పట్టించుకోవడం లేదా? అనేది త్వరలో స్పష్టమవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# చదువులో మనం టాప్ ఉండాలె

- విద్యావ్యవస్థను ప్రక్షాళన చేయండి
- వర్సిటీల్లో అక్కర్లేని కోర్సులు తీసేయండి
- విద్యావ్యవస్థలో ప్రక్షాళన అవసరం
- విద్యాశాఖపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ ఏప్రిల్ 04(సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని,అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం హితవు పలికారు.ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు.

వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనాధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విగ్రహాల నుండి మనం స్ఫూర్తి పొందాలి..

- ప్రజాస్వామికంగా అహింసా పద్ధతిలో ఉద్యమాన్ని నడిపి మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ
- అబ్దుల్ కలాం చెప్పినట్టు కలలు కని వాటిని నిజం చేసుకోవాలి
- గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ..
- మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట పవర్:**విగ్రహాల నుండి మనం స్ఫూర్తి పొందాలి.. అది మనం సన్మార్గంలో నడవడానికి ఉపయోగపడుతుందని ఆర్టీసీ&బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో ప్రజాస్వామికంగా అహింసా పద్ధతిలో ఉద్యమాన్ని నడిపిన బాపూజీ మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం సంతోషదాయకమన్నారు.

కోహెడ మండలం నాగ సముద్రాల మోడల్ స్కూల్ లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో బతకాలంటే

స్పీకింగ్ స్కిల్స్ మాట్లాడే నైపుణ్యం కలిగి ఉండాలని, రైటింగ్ స్కిల్స్ ఉండాలని,డ్రాఫ్ట్ బాగా రాయగలగాలి ,సమస్య వచ్చినప్పుడు ఎలా ఉండాలి అని సమయ స్ఫూర్తి కలిగి ఉండాలనే మూడు అంశాల పై పట్టు ఉండాలన్నారు.

అబ్దుల్ కలాం చెప్పినట్టు కలలు కని వాటిని నిజం చేసుకోవాలన్నారు.గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది.. అందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టాం అన్నారు.నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు 32 మండలాలకు 29 మోడల్ స్కూల్స్ తీసుకొచ్చినట్లు తెలిపారు.మోడల్ స్కూల్ లో సమస్యలు అన్ని పూర్తి చేస్తాం.. వాటర్ ప్లాంటు ఏర్పాటు చేస్తా అని గ్రామాల్లో ఏ సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకురండి.. లేదంటే మా దృష్టికి తీసుకురండి అన్నారు.మీ తల్లిదండ్రులు కష్టపడుతున్నారు.. వారి ఆకాంక్షలకు అనుగుణంగా కష్టపడి చదువుకోండి.. చరిత్ర తెలుసుకోండి అని విద్యార్థులకు సూచించారు.దేశంలో రాష్ట్రంలో పెద్ద పెద్ద వాళ్ళు అంత ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే అని టీచర్ల సమస్యలు పరిష్కారం చేశాం.. బదిలీలు ప్రమోషన్ల చేపట్టాం అన్నారు.ప్రజాస్వామ్యం ,రాజ్యాంగం , స్వాతంత్ర్య చరిత్ర ,తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం , సైన్స్ ,సామాజిక స్పృహ ప్రతి దానిపై మీకు అవగాహన ఉండాలన్నారు.విద్యార్థులకు ప్రతి రోజు జరుగుతున్న జాతీయ అంతర్జాతీయ అంశాల పై ప్రతి రోజు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని కోరారు.

స్కూల్ లో మధ్యాహ్న భోజనం పై ఎప్పటికప్పుడు పరిశీలించాలి.. నాణ్యమైన భోజనం అందించాలి అధికారులకు ఆదేశించారు.స్కూల్ లో కొత్త ఫ్యాన్స్ పెడుతున్నాం.. స్కూల్ గోడలకు పెయింట్స్ వేస్తున్నాం వాష్ రూం లో వాటర్ ప్రాబ్లమ్స్ సాల్వ్ చేస్తాం..స్కూల్ లో మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థినీ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మన చౌదరి మాట్లాడుతూ లైబ్రరీ లో స్వతంత్ర సమరయోధుల గూర్చి, గొప్ప శాస్త్రవేత్తలు, స్పోర్ట్ లో రాణించిన వారి జీవిత చరిత్రలను రోజు 5, 10 నిమిషాలు కేటాయించాలని ముందు మేధావుల గూర్చి తెలుసుకోవాలనే ఆసక్తి మీలో ఉండాలన్నారు.ఒక మనిషి సమాజం లో ఎలా ఎదుగుతున్నాం అంటే జంతువుల పట్ల చూపించే ప్రేమలో తెలుసుకోవచ్చు అన్నారు.మనకున్న సబ్జెక్ కాకుండా చుట్టూ ఉన్న పరిసరాల తెలియాలంటే ప్రతిరోజు న్యూస్ పేపర్ చదవాలి అన్నారు.భాష మీద పట్టు ఉండాలి. ఇంగ్లిష్, హిందీ కూడ నేర్చుకుంటే ప్రపంచం లో ఎక్కడైనా వెళ్లొచ్చని,సాధ్యమైనంత వరకు మాట్లాడాలి. మనసులో ఉంది స్టేజ్ పైన మాట్లాడగలిగితే అన్ని రకాల భయాలు పోతాయి. ఒక లక్ష్యం న్నీ పెట్టుకుని సాధించాలనే పట్టుదల ఉంటే ఏ రంగం లో ఆయన సెటిల్ అవుతారని తెలిపారు.



## సిద్దిపేట క్యాంపు కార్యాలయం లో చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి

**సిద్దిపేట పవర్:** కాళేశ్వరం గోదావరి నీటితో సిద్దిపేట ప్రాంతం సస్యశ్యామలం అయ్యింది..ఒక్క గుంట కూడా ఎండకుండా ఈరోజు పంటలు పండుతున్నాయంటే అది కాళేశ్వరం సాధించిన విజయం 25 ఏండ్ల క్రితం తాగునీటికి సిద్దిపేట ప్రజలు అష్ట కష్టాలు పడ్డారు.. నాడు నీళ్ల సమస్య తో సిద్దిపేట కు పిల్లను ఇవ్వాలంటే భయ పడ్డారు.. KCR సిద్దిపేట కు నీళ్లు తెచ్చి ప్రజల కష్టాలు తీర్చాడు.. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లాలు బిగించి ఆడబిడ్డ బిందె పట్టుకొని ఇంటి బయటకు రాకుండా తాగునీరు ఇచ్చాము..సిద్దిపేట ను అభివృద్ధి లో రాష్ట్రం లోనే ఆదర్శ నియోజకవర్గం గా నిలిపా.. సిద్దిపేట ను చూసి ఇతర రాష్ట్రలవారుకూడా ఆశ్చర్య పోతున్నారు.. సిద్దిపేట చాలా బాగుంది ఇక్కడ పని చేస్తుంటే మా స్వంత గ్రామం లో పనిచేస్తున్నట్టు అని ఇతర ప్రాంత ఉద్యోగులు చెపుతున్నారు.. సిద్దిపేట ప్రజలు మంచివారని కితాబు ఇస్తున్నారు. ఇప్పుడు మాది సిద్దిపేట అని గౌరవం.. గర్వాంగా గా చెప్పుకుంటున్నాం KCR కృషి తో రైలు కూడా వచ్చింది కరీంనగర్ నుండి సిద్దిపేట ఢిల్లీ, బెంగుళూరు, తిరుపతి వరకు రైలు సదుపాయం కల్పిస్తున్నాం వస్తుంది..KCR దీవెనలతో అభివృద్ధి చేశాం. సంవత్సరం న్నర క్రితంతెలంగాణ కు దిష్టి తగిలింది..రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది రాష్ట్రం ఆగం అయ్యింది. సిద్దిపేట అంటే కాంగ్రెస్ నాయకులు ఓరుస్తలేరు. అభివృద్ధి చేయండం తప్పా..రేవంత్ రెడ్డి పాలనలో అన్ని రంగాలు దెబ్బ తిన్నాయి..బ్యాంకులల్లో డిపాజిట్ లు చేసే వాళ్ళు లేకుండ అయ్యిందని బ్యాంకు మేనేజర్లు బాధపడుతున్నారు. రేవంత్ పాలన సగం సగం.. ఆగం ఆగం.. తులం బంగారం లేదు..స్కూటీ టీ లేద కెసిఆర్ కిట్ లేద 4000 పెన్షన్ లేదు.. మహిళలకు 2500 లేదు రైతు రుణమాఫీ లేదు..రైతు బంధు ఎగబెట్టింద్రు సగం మందికి ఋణం మాఫీ కాలేదు.. అసెంబ్లీ లో మీకోసం పోరాడుతా..మీరే నా బలం సిద్దిపేట కు మళ్ళీ పూర్వ వైభవం వస్తుం అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటా..

## శేష జీవితాన్ని... ఆనందంగా గడపాలి..

**సిద్దిపేట పవర్:** శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని సిద్దిపేట సిపి అనురాధ అన్నారు.సిద్దిపేట జిల్లాలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ శుక్రవారం పదవీ విరమణ పొందిన హోంగార్డ్ మహమ్మద్ అబ్దుల్ రసూల్ కి ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో హోంగార్డుగా సుదీర్ఘంగా అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినాడని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పేర్కొన్నారు. ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన హోంగార్డ్స్ సేవలు వినియోగించుకుంటారని తెలిపారు.



## సిద్దిపేట నియోజకవర్గం లో రెండవ రోజు కొనసాగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**సిద్దిపేట పవర్:** ఈరోజు ఏఐసీసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సిద్దిపేట నియోజకవర్గం లో నంగునూర్ మండలం నర్మెట గ్రామం లో ర జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో పాదయాత్ర ను సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి గౌ పూజల హరికృష్ణ గారు ప్రారంభించారు, ఈ సందర్భంగా పూజల హరి కృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల రాజ్యాంగం ను రచించిన అంబేద్కర్ గారి పట్ల, జాతిపిత మహాత్మ గాంధీ పట్ల కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును విమర్శించారు, అలాగే కాంగ్రెస్ ఐడియాలజీ, అంబేద్కర్ ఐడియాలజీ, మహాత్మా గాంధి ఐడియాలజీ ఒక్కటేనని బీజేపీకేంద్రం ప్రభుత్వం భారత రాజ్యాంగం ను సవరించాలని చూస్తుందన్ని అందరు ఖండించాలని కోరారు,కార్యక్రమం లో నంగునూర్ మండల అధ్యక్షులు తప్పట శంకర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాష్ట్ర పీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, బొమ్మల యాదగిరి, ఎల్లం యాదవ్, డీసీసీ మహిళా అధ్యక్షులు లక్ష్మి, రాజబహదూర్ రెడ్డి, ఇమ్రాన్, పవన్,ప్రారంభించారు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రాజ్యాంగాన్ని అవమానిస్తే మట్టిలో కలిసిపోతారు

**సిద్దిపేట పవర్:**భారత రాజ్యాంగాన్ని అవమానిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం త్వరలోనే మట్టిలో కలిసిపోతుందని సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఏఐసిసి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ఒకటవ వార్డ్ ఇంచార్జ్ మెరుగు రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజవర్గ ఇంచార్జ్ పూజలహరికృష్ణ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడడంతో దేశ విదేశాలు తిరిగి అధ్యయనం చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందరి బాగోగులు కోసం రాజ్యాంగాన్ని రచించారు అని అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి రాజ్యాంగం రాస్తే ఆ వ్యక్తిని అవమానించేలా కేంద్ర బిజెపి ప్రభుత్వం అవమానం



చేస్తున్నది అని అన్నారు. అధికార అహంతో రాజ్యాంగాన్ని కేంద్ర మోదీ ప్రభుత్వం అవహేళన చేస్తున్నది అని అన్నారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని ప్రజలు త్వరలోనే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుతారు అని అన్నారు. రాజ్యాంగాన్ని మనం అందరం కలిసి పరిరక్షించుకోకపోతే మన హక్కులు కూడా కేంద్ర ప్రభుత్వం హరించుకుపోతుంది అని అన్నారు. ప్రజలంతా మేల్కొని కేంద్ర ప్రభుత్వానికి సిగ్గు వచ్చేలా నిరసన తెలుపుదాం అని అన్నారు. ఆదాని అంబానీ లాంటి బడా బడా వ్యాపారస్తులకు మేలు కల్పించేందుకు రాజ్యాంగంలో మార్పు తెస్తున్నారు అని అన్నారు. ఇకనైనా మోడీ చెంపలు వేసుకుని అన్ని వర్గాల వారికి క్షమాపణ చెప్పేలా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చకుండా తగిన బుద్ధి చెబుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి ముద్దం లక్ష్మి పయ్యావుల ఎల్లం సాకి ఆనంద్ రియాజ్ మార్క సతీష్ గౌడ్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆరోగ్యమే మహాభాగ్యమంటు సాయికృప విద్యార్థుల అవగాహన కార్యక్రమం

**సిద్దిపేట పవర్**సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామంలోసాయికృప విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ,సామాజికఅవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యాలయం ప్రిన్సిపల్ వనజ ఆధ్వర్యంలో 5 నుండి 8 వ తరగతులకు చెందిన విద్యార్థులు పాలిథిన్ పేపర్ తో తయారు చేసిన ప్లేట్స్ వాడడం వలన కలిగే ఆరోగ్య సమస్యల్ని,జంక్ ఫుడ్ తీసుకోవడం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ వనిజ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు దుద్దెడ,అంకిరెడ్డిపల్లి తో పాటు పలు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పేపర్ ప్లేట్స్ వాడకం పూర్తిగా ఆపి వేయాలని చెప్పారు. వాటిని వాడడం వల్ల మన ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎలా నష్టం కలగజేస్తున్నాయో వివరించారని తెలిపారు. ప పర్యావరణ హిత ప్లేట్లు వాడాలని సూచించారు. పిల్లల్లో కలిగే అనేక ఉదర,ఇతర సమస్యలకు చిప్స్ వంటి జంక్ ఫుడ్ తీసుకోవడం ప్రధాన కారణమని వాటిని తినడం మానేసి



దానికి బదులుగా ఆరోగ్యకరమైన పల్లి,నువ్వులు,బెల్లం వంటి పదార్థాలను ఆహారంగా తీసుకోవాలని కోరారు. ఆరోగ్యమే,మహాభాగ్యం అని అందరూ ఆరోగ్యంగా జీవించాలని అభిలాషించారు.

## అసహజ లైంగిక వీడియో సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేసిన వ్యక్తి అరెస్టు


**సిద్దిపేట పవర్:** మైనర్స్ సెక్స్ అసహజ లైంగిక వీడియో సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేసిన వ్యక్తిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ తరలించినట్లు దుబ్బాక సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు కేసు వివరాలు తెలియపరుస్తూ భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మిడిదొడ్డి మండలం, లక్ష్మీ నగర్ గ్రామానికి చెందిన పుట్ట అనిల్ అను వ్యక్తి, గత కొన్ని రోజుల క్రితం తన ఫోన్ ద్వారా మైనర్ సెక్స్ వీడియోలు చూస్తూ అసహజ లైంగిక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందున సైబర్ సెక్యూరిటీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి పై నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించి నేరం ఒప్పుకున్నందున అతని మొబైల్ ఫోన్ సిమ్ కార్డు, డివిడి స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియాను మంచికి ఉపయోగించుకోవాలని దానివల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు.

# ఆన్ లైన్ బెట్టింగ్... డ్రగ్స్ కు యువత దూరగా ఉండాలి..

- ఆన్లైన్ బెట్టింగ్స్ కి బానిసలై ఎంతోమంది యువత ప్రాణాలు కోల్పోతున్నారు.
- క్రీడలతో మానసికొల్లాసం...
- చదువులో... ఆటల్లో పోటీ పడాలి..
- చిన్న కోడూరు మండలం కెసిఆర్ వాలి బాల్ పోటీ ల బహుమతుల ప్రధానం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు..

**సిద్దిపేట పవర్:** ఆటల్లో.. చదువులో పోటీ పడాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు అన్నారు.. సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో ఇటీవల జరిగిన కెసిఆర్ వాలి బాల్ టోర్నమెంట్ బహుమతుల. ప్రధానోత్సవం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ఆన్ లైన్ బెట్టింగ్స్, డ్రగ్స్ కి బానిస కావొద్దని సూచించారు.. గతంలోనే కెసిఆర్ గారు రాష్ట్రంలో ఆన్లైన్ బెట్టింగ్స్ ను నిషేధించారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఎంతోమంది యువత విద్యార్థులు ఉద్యోగస్తులు బెట్టింగ్ యాప్స్ బారినపడి చివరికి ప్రాణాలు కోల్పోతున్నారు. ఆన్లైన్ బెట్టింగ్స్ కి యువత దూరంగా ఉండాలని.పిలుపునిస్తున్నారు మీ వీలువైన జీవితాలను బలి చేసుకోకండని చెప్పారు..

జీవితంలో పైకి వచ్చేందుకు బాగా కష్టపడండి బాగా చదవండి స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవలన్నారు.. తక్కువ సమయంలో షార్ట్ కట్ మెథడ్స్ తో ఆర్థికంగా ఎదగాలని ఆలోచనకు దూరంగా ఉండాలి. బెట్టింగ్ యాప్స్ వల్ల కుటుంబాల పరువు పోతుంది. మిమ్మల్ని కన్న తల్లిదండ్రులను గుర్తు చేసుకోండి మీ భార్య పిల్లల్ని గుర్తు చేసుకోండి.ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ నిర్వహించే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని పీడి యాక్టులు పెట్టి అరెస్టు చేయాలని, యువతను వారి నుండి కాపాడాలని డిమాండ్ చేశారు.. యువత చదువు తో పాటు, క్రీడల్లో పోటీ పడాలని చెప్పారు.. చదువు ఎంత ముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యమన్నారు.. ఇటీవల చిన్న కోడూరు లో నిర్వహించిన వాలి బాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు.ఓటమి గెలుపు కు




నాందని నిరంతరం పోటీ పడాలన్నారు.. గెలుపొందిన గోనేపల్లి గ్రామానికి లక్ష రూపాయాల నగదు బహుమతి, సెకండ్ థర్డ్ రన్నర్ గా నిలిచిన చందలాపూర్ 75వేలు, మేడి పల్లి గ్రామానికి 50 వేలు నగదు బహుమతి ట్రోఫి లను అందజేశారు.. ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు

## 12 న జిల్లా కేంద్రంలో వీర హనుమాన్ విజయ యాత్ర

**సిద్దిపేట పవర్**విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం, శోభ యాత్ర, హనుమాన్ జయంతి సందర్భంగా వీర హనుమాన్ విజయ యాత్ర ప్రతి సంవత్సరం లాగే అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని విశ్వహిందూ పరిషత్ విభాగ్ సహ కార్యదర్శి గ్యాదరి రాజారాం తెలిపారు. కొంతమంది వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం శ్రీరాముని శోభాయాత్ర పేరుతో చందాల కోసం వేధింపులకు గురి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, వారికి విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాలకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో వీర హనుమాన్ విజయ యాత్ర గోడ పత్రికను బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం బజరంగ్దళ్ జిల్లా సహా కార్యదర్శి మురళి, విహెచ్పి జిల్లా కార్యదర్శి నరేష్ తో కలిసి వారు మాట్లాడారు. ఈనెల 12న సిద్దిపేట జిల్లా కేంద్రంలో వీర హనుమాన్ విజయ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఈ యాత్ర రంగదాంపల్లి హనుమాన్ దేవాలయం నుంచి మొదలై బిజేఆర్ చౌరస్తా, పాత బస్టాండు నరసాపూర్ చౌరస్తా లాల్ కమాన్ మీదుగా రూరల్ పోలీస్ స్టేషన్ వద్దగల హనుమాన్ దేవాలయం వరకు కొనసాగుతుందన్నారు. ఈ యాత్రలో హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని విజేతనం చేయాలని కోరారు. అలాగే శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం రోజున శ్రీ వెంకటేశ్వర ధ్యాన మందిరంలో సీతారాముల కళ్యాణం, శోభ యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. అయితే కొంతమంది వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మరొక శోభయాత్ర నిర్వహిస్తున్నామని చెబుతూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వారి శోభాయాత్రకు గాని, వారికి గాని విశ్వహిందూ పరిషత్ కు, బజరంగ్దళ్ కు ఎలాంటి సంబంధం లేదని, వారు చందాలు అడిగితే ఎవరు సహకరించ వద్దని తెలిపారు.


WWW.SIDDIPETPOWER.COM




## సిద్దిపేట అమ్మాయి (అశ్ర నర్మిన్) కి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

**సిద్దిపేట పవర్:** రవీంద్రభారతి నిర్వహించిన ఎక్స్ ప్లోరా ది నాలెడ్జ్ ఒలంపియాడ్ 2024-2025 సిద్దిపేట లో జరిగిన జనరల్ నాలెడ్జ్ ఎగ్జామినేషన్ లో మాస్టర్ మైండ్ స్కూల్ లో 10 వ తరగతి చదువుతున్న అశ్రా నర్మిన్ కి స్టేట్ లో మొదటి స్థానం సాధించినందున ఆమెను హైదరాబాద్ లోని రవీంద్ర భారతి అడిటోరియం లో జరిగిన అవార్డు సెరోమోనీ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ గా హాజరైన వి వి లక్ష్మి నారాయణ ( ఎక్స్ జాయింట్ డైరెక్టర్ సెంట్రల్ బ్యూరో అఫ్ ఇన్వెస్టిగేషన్ సిబిఐ) చేతుల మీదుగా అవార్డును పొందారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్. శ్రీనివాస రావు (ఎక్స్ ఇండియన్ ఆర్మీ ఆఫీసర్), డాక్టర్. టి విశ్వం (ప్రొఫెసర్ గీతం స్కూల్ ) జోసెఫ్ రత్న జయాకర్ , గెస్ట్ అఫ్ హానర్ గా మాస్టర్ మైండ్ స్కూల్ ఛైర్మన్ రాజు సంఘాని పాల్గొన్నారు.



## ఇరిగేషన్ అధికారులతో
# హరీశ్‌రావు సమీక్ష..

**సిద్దిపేట పవర్:** ఈసారి యాసంగి పంటకు సాగునీటి ఇబ్బందులు తలెత్తాయని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. అధికారుల సమన్వయంతో తాత్కాలిక కాల్వ ఏర్పాటు చేయడం వల్ల కొంత ఇబ్బందులు తొలిగాయని పేర్కొన్నారు. వచ్చే యాసంగి పంట వరకు శాశ్వతంగా కాలువను ఏర్పాటు చేయాలని.. అందుకు తగిన ప్రణాళిక చేపట్టాలని సూచించారు.సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో హరీశ్‌రావు శుక్రవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. సిద్దిపేట నియోజకవర్గంలో పలు గ్రామాల్లోని సాగు నీటి సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈసారి 50 వేల ఎకరాలకు సాగునీరు అందించామని పేర్కొన్నారు. ఆయకట్టు పెరిగిన దృష్ట్యా Rd 7,Rd8,Rd 9 కాలువలను త్వరితగతిన పూర్తి చేయాలని, రంగనాయకసాగర్ - మల్లన్న సాగర్‌ను అనుసంధానం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని పెండింగ్ పనులు, పెండింగ్ కాల్వలను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఇర్కోడ్ లిఫ్ట్ పనులను వేగవంతం చేయాలన్నారు. చందలాపూర్ లిఫ్ట్ పనులు, కస్తూరిపల్లి, గోపులాపూర్ చెక్‌డ్యామ్ పనులు ప్రారంభం చేయాలన్నారు. పెండింగ్ పనులను పూర్తిచేసిన ఘన్‌పూర్ పంప్‌హౌజ్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు.



## విద్యార్థులు చదువుతోపాటు
# క్రీడల్లో రాణించాలి

**సిద్దిపేట పవర్:** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆట వస్తువుల కొరత ఉందని తెలిసి ఓ ఎన్ఆర్ఐ ఉదారత చాటుకున్నారు. కేజీబీవీలో ఆట వస్తువులు లేవని రాయపోల్ ఎస్సై రఘుపతికి ప్రిన్సిపల్ తెలియజేశారు. ఎస్సై ద్వారా ఈ విషయం తెలుసుకున్న ఆయన స్నేహితురాలు సీహెచ్ ప్రశాంతి రెడ్డి (అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్) వెంటనే రూ.10వేల విలువైన ఆటవస్తువులను పంపించారు. వాటిని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి ఇవాళ విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల కోసం ఆటవస్తువులను పంపించిన ప్రశాంతి రెడ్డిని ఏసీపీ అభినందించారు.చదువుతో పాటు ఆటల్లో కూడా పాల్గొంటూ విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండాలని ఏసీపీ పురుషోత్తం రెడ్డి సూచించారు. విద్య నేర్చుకోవడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. పిల్లలకు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మహిళలు, బాలికల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మంచిగా చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు.



## రాజ్యాంగంపై బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంది

**సిద్దిపేట పవర్:** ఏఐసిసి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సిద్దిపేట నియోజకవర్గంలో నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో పాదయాత్రను నిర్వహించారు వివిధ గ్రామాలలో నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పాదయాత్రలను ప్రారంభించారు ఈ సందర్భంగా పూజలహరి కృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల రాజ్యాంగంలో రచించిన అంబేద్కర్ గారి పట్ల జాతిపిత మహాత్మా గాంధీ పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును విమర్శించారు కాంగ్రెస్ ఐడియాలజీ అంబేద్కర్ ఐడియాలజీ మహాత్మా గాంధీ ఐడియాలజీ ఒకటేనని బిజెపి కేంద్రం ప్రభుత్వ భారత రాజ్యాంగంలో సవరించాలని చూస్తుందని ఖండించారు ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పట శంకర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాష్ట్ర పిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి బొమ్మల యాదగిరి ఎల్లం యాదవ్ డిసిసి మహిళా అధ్యక్షులు లక్ష్మి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజ్ బహదూర్ రెడ్డి ఇమ్రాన్ పవన్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## రాజ్యాంగాన్ని అవమానిస్తే
# మట్టిలో కలిసిపోతారు

**సిద్దిపేట పవర్:** భారత రాజ్యాంగాన్ని అవమానిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం త్వరలో నే మట్టిలో కలిసిపోతుందని సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఏఐసిసి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ఒకటవ వార్డ్ ఇంచార్జ్ మెరుగు రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడడంతో దేశ విదేశాలు తిరిగి అధ్యయనం చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి బాగోగులు కోసం రాజ్యాంగాన్ని రచించారు అని అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి రాజ్యాంగం రాస్తే ఆ వ్యక్తిని అవమానించేలా కేంద్ర బిజెపి ప్రభుత్వం అవమానం చేస్తున్నది అని అన్నారు. అధికార అహంతో రాజ్యాంగాన్ని కేంద్ర మోదీ ప్రభుత్వం అవహేళన చేస్తున్నది అని అన్నారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని ప్రజలు త్వరలోనే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుతారు అని అన్నారు. రాజ్యాంగాన్ని మనం అందరం కలిసి పరిరక్షించుకోకపోతే మన హక్కులు కూడా కేంద్ర ప్రభుత్వం హరించుకుపోతుంది అని అన్నారు. ప్రజలంతా మేల్కొని కేంద్ర ప్రభుత్వానికి సిగ్గు వచ్చేలా నిరసన తెలుపుదాం అని అన్నారు. ఆదాని అంబానీ లాంటి బడా బడా వ్యాపారస్తులకు మేలు కల్పించేందుకు రాజ్యాంగంలో మార్పు తెస్తున్నారు అని అన్నారు. ఇకనైనా మోడీ చెంపలు వేసుకుని అన్ని వర్గాల వారికి క్షమాపణ చెప్పేలా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చకుండా తగిన బుద్ధి చెబుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మి, పయ్యావుల ఎల్లం, సాకి ఆనంద్ రియాజ్ ,మార్క సతీష్ గౌడ్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్ల్స్ హాస్టల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

- **జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగర్వాల్**



**సిద్దిపేట పవర్**సి టెంపుల్ వద్ద ఉన్న ప్రభుత్వ కాలేజ్ బాలికల హాస్టల్ ని జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనకిలో భాగంగా విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం అందుతుందా అని విద్యార్థినిలను అడగగా అందుతుందని సమాధానం ఇచ్చారు .ఏమి సమస్యలు ఉన్నాయని విద్యార్థులను అడుగగా వసతి సరిపోవటం లేదని ఇరుకు గదులతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. పోచమ్మ గుడి వద్ద ఆర్టీసీ బస్సులు ఆపక పోవడం వలన ఇబ్బంది పడుతున్నట్లు తెలుపగానే స్పందించిన అడిషనల్ కలెక్టర్ ఆర్టీసీ డిఎం కి ఫోన్ చేసి పోచమ్మ టెంపుల్ బస్ స్టాప్ దగ్గర ఆర్టీసీ బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

డైనింగ్ హాల్ లోకి వెళ్లి వండిన ఆహార పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. పెరుగు నాణ్యత పెంచాలని , తప్పనిసరిగా నెయ్యి వాడకం ఉండాలని హెచ్ డబ్ల్యు ఓ ని ఆదేశించారు. స్టోర్ రూమ్ లోకి వెళ్లి అన్ని సామగ్రిని నాణ్యత ఆహార పదార్థాలను వస్తువు పైన ఉన్న కాలపరిమితి తేదీలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. వారి వెంట అర్బన్ తాసిల్దార్ సలీం ఉన్నారు.

## గురుకుల పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

**సిద్దిపేట పవర్:** సిద్దిపేట జిల్లా కేంద్రం లోని ఇస్లామియా కళాశాలలో కొనసాగుతున్న తెలంగాణ అల్పసంఖ్యాకుల బాలికల గురుకుల పాఠశాల ను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురుకుల ప్రాంగణంలోని తరగతి గదులను, భోజన శాలను, వంటశాలను, డార్మెటరీని తనిఖీ చేశారు. బాత్రూం టాయిలెట్స్ ని కూడా తనిఖీ చేసి పరిశుభ్రత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.



## వరి ధాన్య కోనుగోలు కేంద్రాన్ని
# ప్రారంభించిన కలెక్టర్

**సిద్దిపేట పవర్**సిజిల్లాలోని వరిధాన్య కోనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా అన్ని సౌకర్యాలు అందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆదేశించారు. శుక్రవారం కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గల వరిధాన్య కోనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఐకెపి సెంటర్ లలోనే వరిధాన్యం కోనుగోలు అవసరమైన పాడి క్లీనర్లు, విద్యుత్ సౌకర్యం, గన్ని బ్యాగ్ లు టార్పాలిన్ కవర్లు, సంచులు ధాన్యం తో నింపి కుట్టడానికి సూతిల్ దారాలు సెంటర్లో తప్పనిసరిగా ఉంచాలని సెంటర్ ఇన్చార్జిలకు తెలిపారు. తేమశాతం రాగానే వేగంగా లోడ్ చేసేవిధంగా చర్యలు, అకాల వర్షాలు సంభవిస్తే ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు తప్పనిసరిగా ఉంచేలా సెంటర్ ఇంచార్జి లు చూసుకోవాలన వీధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెంటర్లకి వచ్చి ధాన్యాన్ని అమ్ముకునేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయ్యాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట డిఆర్డిఎ పిడి జయదేవ్ ఆర్యా, ఆర్డీవో రామ్మూర్తి, సివిల్ సప్లై డిఎం ప్రవీణ్, తహసిల్దార్ సురేఖ, ప్రజాప్రతినిధులు, సెంటర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## అసహజ లైంగిక వీడియో సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేసిన వ్యక్తి అరెస్టు

**సిద్దిపేట పవర్**:మైనర్స్ సెక్స్ అసహజ లైంగిక వీడియో సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేసిన వ్యక్తిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ తరలించినట్లు దుబ్బాక సీఐశ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు కేసు వివరాలు తెలియపరుస్తూ భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మిడిదొడ్డి మండలం, లక్ష్మి నగర్ గ్రామానికి చెందిన పుట్ట అనిల్ అను వ్యక్తి, గత కొన్ని రోజుల క్రితం తన ఫోన్ ద్వారా మైనర్ సెక్స్ వీడియోలు చూస్తూ అసహజ లైంగిక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందున సైబర్ సెక్యూరిటీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి పై నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించి నేరం ఒప్పుకున్నందున అతని మొబైల్ ఫోన్ సిమ్ కార్డు, డివిడి స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు

## ఓపెన్ స్కూల్ పదవ, ఇంటర్మీడియట్
# పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్**

**సిద్దిపేట పవర్**సి ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అధికారుల ఆదేశించారు. జిల్లాలో ఓపెన్ టెన్త్ , ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించడంపై శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ నెల 20 నుండి 26 వరకు జరగనున్న పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖలకు విధులను కేటాయించడం జరిగిందని ముఖ్యంగా ఎడ్యుకేషన్, రెవెన్యూ, పోలీస్, మెడికల్ అండ్ హెల్త్, ఆర్టీసీ, ట్రాన్స్పోర్ట్, పోస్టల్ మరియు ఎలక్ట్రిసిటీ తదితర శాఖలు ఆయా శాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఓపెన్ 10 వ తరగతిలో 4 పరీక్ష కేంద్రాల ద్వారా మొత్తం 564 మంది విద్యార్థులు, ఓపెన్ ఇంటర్మీడియట్ లో 5 పరీక్ష కేంద్రాల ద్వారా 896 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని అన్నారు. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్లు, ఇన్విజిలెటర్లను నియమించామని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి మాస్ కాపియింగ్ లేకుండా జిల్లాలో పరీక్షలను నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ సరఫరా చేయాలని, త్రాగునీరు, మరుగుదొడ్లు, అత్యవసర మందులు, వైద్య సిబ్బందిని పరీక్ష కేంద్రాలలో సమకూర్చాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసు వారు బందోబస్తు ఏర్పాటు చేయాలని, అన్ని శాఖలు సమన్వయంతో పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ, పోస్టల్, హెల్త్, పోలీస్, ఎలక్ట్రిసిటీ ఇతర శాఖల అధికారులుపాల్గొన్నారు.

